ఆంధ్రభూమి

# కెనెరా హెచ్‌ఎస్‌బిసి నుంచి జీవిత బీమా సిమ్యులేటర్

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, మే 19: ఆర్థిక ప్రణాళిక అవసరంపై కస్టమర్లలో అవగాహన పెంచేందుకు కెనెరా హెచ్‌ఎస్‌బిసి ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ జీవిత బీమా సంస్థ తాజాగా లైఫ్ ఇన్సూరెన్స్ సిమ్యులేటర్ (ఎల్‌ఐఎస్)ను ప్రవేశపెట్టింది. ఇది ఒకరంగా ఇంటరాక్టివ్ సాఫ్ట్‌వేర్‌గా పని చేస్తుందని ఆ కంపెనీ తెలిపింది. ఒక వ్యక్తి ఆదాయం, వ్యయాలు, అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎంత మొత్తంలో బీమా చేయవచ్చనే అంశాలను ఇది వెల్లడిస్తుంది.

కస్టమర్ తన ఆర్థిక అవసరాలను గుర్తించడంలో ఈ సాఫ్ట్‌వేర్ తోడ్పడుతుంది. ఈ సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా సంస్థ సేల్స్, మార్కెటింగ్ డైరక్టర్ మారియో పెరెజ్ మాట్లాడుతూ లక్ష్యాలను నిర్ధేశించుకోవడం, వనరులను అంచనా వేసుకోవడం, భవిష్యత్తు ఆర్థిక అవసరాలను గుర్తించడం వంటివి ఫైనాన్సియల్ ప్లానింగ్‌లో ఉంటాయని ఒక ప్రకటనలో తెలిపారు.

కెనరా హెచ్‌ఎస్‌బిసి ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ జీవిత బీమా సంస్థ అనేది భారత దేశంలో రెండు అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులైన కెనరా బ్యాంక్, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్‌లతో పాటు హెచ్‌ఎస్‌బిసి ఇన్సూరెన్స్ (ఆసియా పసిఫిక్) హోల్డింగ్స్ లిమిటెడ్‌ల జాయింట వెంచర్‌గా ఉంటుందని ఆయన వెల్లడించారు.